క్లుప్తంగా

బూత్ కన్వీనర్ల పాత్ర కీలకం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి విజయరాజు

చింతలపూడి: రానున్న ఎన్నికల్లో బూత్ కన్వీనర్ల పాత్ర కీలకమని వైఎస్సార్ సీపీ చింతలపూడి ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజు అన్నారు. స్థానిక వీకేఎం ఫంక్షన్ హాల్‌లో గురువారం బూత్ కన్వీనర్లు, గృహ సారథులకు ఏర్పాటుచేసిన అవగాహనా సదస్సులో ఆయన మాట్లాడారు. జగనే మళ్లీ ముఖ్యమంత్రి ఎందుకు కావాలి అనే అంశంపై దిశ, నిర్దేశం చేశారు. మేనిఫెస్టోలో మహిళలకు ఇచ్చిన ప్రాధాన్యత దేశంలోనే ఎక్కడా లేదని అన్నారు. రానున్న మూడు రోజుల్లో ఓటర్లను నేరుగా కలవాలని, చంద్రబాబు మోసపూరిత మేనిఫెస్టోపై అవగాహన కల్పించాలని ఏఎంసీ చైర్‌పర్సన్ జగ్గవరపు జానకిరెడ్డి సూచించారు. సదస్సులో పార్టీ నియోజకవర్గ పరిశీలకులు జయప్రకాష్, జెడ్పీటీసీ ఎం నీరజా సుధాకర్, ఎంపీపీ రాంబాబు నాయక్, పార్టీ పట్టణ కన్వీనర్ కొప్పుల నాగేశ్వరరావు, మండల సచివాలయాల కన్వీనర్ ఎం రాంబాబు, పట్టణ సచివాలయాల కన్వీనర్ బి.చెంచమరాజు, వైఎస్సార్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి గంధం చంటి, పార్టీ యూత్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.దినేష్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సీహెచ్ ఖాదర్ బాబు, మండల బూత్ కమిటీల కన్వీనర్ ఎస్ భరత్‌రెడ్డి, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అభ్యర్థి విజయరాజును కలిసిన పవన్‌కుమార్



విజయరాజుకు మొక్క ఇస్తున్న పవన్‌కుమార్

జంగారెడ్డిగూడెం రూరల్: వైఎస్సార్ సీపీ యూత్ జంగారెడ్డిగూడెం మండలం అధ్యక్షుడిగా నియమితులైన మండలంలోని కేతవరం గ్రామానికి చెందిన ఎలికే పవన్ కుమార్ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజును మర్యాద పూర్వకంగా కలిశారు. విజయరాజుకు పూల మొక్కను అందజేశారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

జంగారెడ్డిగూడెం: స్థానిక మెట్ట సబ్‌స్టేషన్ పరిధిలో లైన్ నిర్వహణ నిమిత్తం ఈ నెల 3న విద్యుత్ సరఫరా ఉండదని ఈఈ పి.రాధాకృష్ణ తెలిపారు. పట్టణంలోని సుబ్బారెడ్డి కాలనీ, అశ్వారావుపేట రోడ్డు, కొడాలి వారి వీధి, టీచర్స్ కాలనీలో ఉదయం 6 నుంచి 9 గంటల వరకు, కాలేజ్ రోడ్డు ఏరియా, ఉప్పలమెట్ట, ప్రభుత్వ ఆసుపత్రి, డాంగే నగర్, జేపీ సెంటర్లలో ఉదయం 9 నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

నేడు, రేపు టి.నరసాపురంలో..

టి.నరసాపురం: రాజుపోతేపల్లి సబ్‌స్టేషన్ పరిధి కొత్తగూడెం ఫీడర్‌కు ఈ నెల 3, 4 తేదీల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ ఉండదని అధికారులు తెలిపారు.

నేడు బుట్టాయగూడెంలో..

బుట్టాయగూడెం: బుట్టాయగూడెంలో శుక్రవారం ఉదయం 6 నుంచి మధ్యాహ్నం 11 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీఈ పీడీ సీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పి.రాధాకృష్ణ తెలిపారు.

వలంటీర్ల రాజీనామా

కుక్కునూరు: తమపై చంద్రబాబు తన అనుచరులతో ఈసీకి ఫిర్యాదు చేయించడంపై నిరసనగా శ్రీధర వేలేరు సచివాలయానికి చెందిన 9 మంది వలంటీర్లు రాజీనామా చేశారు. రాజీనామాలను సచివాలయ సెక్రటరీకి అందజేశారు.

హోమ్ ఓటింగ్‌కు ఏర్పాట్లు

బుట్టాయగూడెం: 85 సంవత్సరాలు పైబడిన, వికలాంగులు, ఇంటికే పరిమితమైన వారు 92 మందిని గుర్తించామని, వీరంతా ఈనెల 3వ తేదీ ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఇంటి వద్ద ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఏర్పాట్లు చేశామని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం సూర్యతేజ తెలిపారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



అంకాలగూడెంలో క్రికెట్ పోటీలు ప్రారంభిస్తున్న దృశ్యం

కొయ్యలగూడెం: అంకాలగూడెంలో (టెన్నిస్ బాల్) క్రికెట్ టోర్నమెంట్ పోటీలు గురువారం ప్రారంభమయ్యాయి. గంటా సూర్యచంద్రం మెమోరియల్ టోర్నమెంట్‌లో భాగంగా 15వ తేదీ ఫైనల్స్ పోటీలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. గంటా జానకి రమణ ల్యాండ్ మార్క్ ప్రాంగణంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహిస్తున్నామని, రూ.వెయ్యి ఎంట్రీ ఫీజుతో మూడో తేదీలోగా నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. వివరాలకు సెల్ నెంబర్ 95052 11122లో సంప్రదించాలని పేర్కొన్నారు.

సంక్షేమ పాలన జగనన్నతోనే సాధ్యం

వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి



పోలవరం రూరల్: ఎమ్మెల్యే బాలరాజు, అభ్యర్థి రాజ్యలక్ష్మిలతో నాయకులు



పోలవరం రూరల్: ఓట్లు అభ్యర్థిస్తున్న బాలరాజు, రాజ్యలక్ష్మి

పోలవరం రూరల్: రాష్ట్రంలో సంక్షేమ పాలన జగనన్నతోనే సాధ్యమని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి అన్నారు. పోలవరం మండలం మహాలక్ష్మీదేవిపేట, గూటాల, కొత్తపట్టిసీమ, ఎల్ఎన్‌డీపేట గ్రామాల్లో గురువారం ఆమె పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజుతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు చేయగలిగినంత మాత్రమే మ్యానిఫెస్టోలో పెట్టి, ధీమాగా అమలు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. గత ఐదేళ్లలో నవరత్నాల పేరుతో ప్రతి ఇంటిలో లబ్ధి చేకూరే విధంగా సంక్షేమ పథకాలు అమలు చేశారని చెప్పారు. చంద్రబాబు అబద్ధపు వాగ్దానాలు చేస్తున్నారని, నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. బాలరాజు, రాజ్యలక్ష్మిలకు అడుగడుగునా ఘనస్వాగతం పలుకుతూ ప్రజలు దండలు వేసి హారతులు పట్టారు. మహిళలు మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డినే సీఎం చేసుకుంటామని తెలిపారు. మోటార్ సైకిళ్లతో ర్యాలీ నిర్వహించారు. జై జగన్, జై జగన్ అంటూ నినదించారు. బాలరాజు మోటార్‌సైకిల్‌పై కార్యకర్తలు, నాయకులతో కలిసి ర్యాలీగా తిరుగుతూ ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ బుగ్గా మురళీకృష్ణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పథకాలే శ్రీరామరక్ష

బుట్టాయగూడెం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలే వైఎస్సార్ సీపీకి శ్రీరామరక్ష అని లక్ష్మడుగూడెం సర్పంచ్ మడకం రామలక్ష్మి, ఎంపీటీసీ చారపు సుజాతలు అన్నారు. గురువారం రాత్రి లక్ష్మడుగూడెం సచివాలయ పరిధి గ్రామాల్లో వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాజ్యలక్ష్మి, సునీల్‌కుమార్ యాదవ్‌ను గెలిపించాలని కోరారు. నాయకులు రేపాకుల చంద్రం, చింతపల్లి వెంకటేశ్వరరావు, ఆర్ఎస్ ప్రకాష్, ఆర్ మనోహర్, వెట్టి వెంకమ్మ, మడకం సూర్యచంద్రరావు, తిప్పా కోటేశ్వరరావు, ఆలూరి వెంగళిరెడ్డి, ఆలూరి పాపిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జోరుగా వైఎస్సార్ సీపీ ప్రచారం

కొయ్యలగూడెం: వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. గురువారం కొయ్యలగూడెం పట్టణ పరిధిలోని మేనిఫెస్టోతో ప్రచారం చేస్తూ ప్రజలను ఓట్లు అభ్యర్థించారు. ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు కారుమూరు సునీల్, తెల్లం రాజ్యలక్ష్మిలను ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అఖండ విజయాన్ని చేకూర్చాలని ఓటర్లను అభ్యర్థించారు.

అర్హులందరికీ పథకాలు

బుట్టాయగూడెం(జీలుగుమిల్లి): వైఎస్సార్‌సీపీ పాలనలో అర్హులందరికీ సంక్షేమ ఫలాలు ఇంటికే చేరేలా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేశారని పార్టీ నాయకులు కక్కిరాల చక్రి, కక్కిరాల రాము, చిట్టిబొమ్మ శ్రీను తెలిపారు. గురువారం సాయంత్రం వారు జీలుగుమిల్లిలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు తెల్లం రాజ్యలక్ష్మి, కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్‌లను ఫ్యానుగుర్తుపై ఓట్లేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బూరుగు ప్రేమ్‌కుమార్, కొప్పుల సత్యనారాయణ, కొప్పుల ప్రసాద్, బొంతు రవితేజ, కుసుమ వెంకట్, గంగుల రమేష్, నారాగాని బుజ్జి, సిర్రి మోహన్, శీలం చిన్న వెంకన్న, కొడమంచలి సునీల్, కొప్పుల వెంకటేశ్వరరావు, జితేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

వసంత్‌నగర్ కాలనీలో ఎన్నికల ప్రచారం

ద్వారకాతిరుమల: స్థానిక వసంత్‌నగర్ కాలనీలో గురువారం రాత్రి వైఎస్సార్ సీపీ నాయకులు గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ చెలికాని రాజబాబు, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు అచ్యుత ఏసుబాబు, మండల యూత్ అధ్యక్షుడు పెద్దిరెడ్డి నాగేశ్వరరావు, యిమ్మడి నాగు, పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్, ఉక్కుర్తి వెంకట్రావు తదితరులు ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యేగా తానేటి వనితను, ఎంపీగా గూడూరి శ్రీనివాస్‌ను గెలిపించాలని కోరారు. నాయకులు చిలుకూరి చంద్రం, రుద్ర శివ, పీపీ బ్రదర్స్, బొండాడ సత్యకిరావు, చెన్నూరి రామకృష్ణ, ములకాల పానకాలు, కంచుం అంజిబాబు, సర్పంచ్ కుంటం స్వర్ణలత, నడికట్టు చిన్న, చిలుకూరి వెంకన్న, దూలపల్లి ప్రసాద్, చిలుకూరి నాగ సుబ్రహ్మణ్యం, వెజ్జు వేణు, పొంగులేటి రమేష్, రాము, చిలుకూరి నాగ, కేశవాచారి, నాగాచారి ఉన్నారు.

ఉపాధి పనుల ప్రాంతంలో ఎన్నికల ప్రచారం

టి.నరసాపురం: వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు దేవరపల్లి ముత్తయ్య ఆధ్వర్యంలో నాయకులు టి.నరసాపురం పంచాయతీ పరిధిలో నిర్వహిస్తున్న ఉపాధి పనుల ప్రాంతంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాలను వివరించారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు తెల్లం రాజ్యలక్ష్మి, కారుమూరి సునీల్‌కుమార్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. పార్టీ శ్రేణులు అభిమానులు పాల్గొన్నారు.



బుట్టాయగూడెం: లక్ష్మడుగూడెంలో ప్రచారం చేస్తున్న ప్రజాప్రతినిధులు



బుట్టాయగూడెం: జీలుగుమిల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు, కార్యకర్తలు



కొయ్యలగూడెం : మేనిఫెస్టోతో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు



ద్వారకాతిరుమల : వసంత్‌నగర్ కాలనీలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు

చంద్రబాబుపై పింఛన్‌దారుల ఆగ్రహం



జంగారెడ్డిగూడెం యూనియన్ బ్యాంకులో పింఛన్ లబ్ధిదారుల పడిగాపులు



ఏపీజీవీబీ బ్యాంకు వద్ద ఎండలో నిలబడలేక షాప్ వద్ద వృద్ధుల అవస్థలు

● బ్యాంకుల వద్ద పడిగాపులు ● కొందరికి నిరాశ

జంగారెడ్డిగూడెం / కుక్కునూరు : పింఛన్ లబ్ధిదారులతో బ్యాంకులు కిటకిటలాడాయి. మే ఒకటో తేదీన సొమ్ములు డీబీటీ పద్ధతి ద్వారా బ్యాంకులో జమచేశామని చెప్పడంతో లబ్ధిదారులు గురువారం బ్యాంకుల్లో సొమ్ములు జమ అయినవి లేనివి చూసేందుకు వెళ్లారు. కొందరికి జమ కాగా, వారు పింఛన్ సొమ్ములు తీసుకున్నారు. మరికొందరికి ఆధార్‌కార్డు లింక్ కాకపోవడంతో నిరాశగా వెనుదిరిగారు. వలంటీర్లపై అక్కసుతో చంద్రబాబు పింఛన్ అందకుండా చేయడంతో మండు వేసవిలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పింఛన్‌దారులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో చంద్రబాబుకి తగిన బుద్ధి చెబుతామని వృద్ధులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

మా ఉసురు తగులుతుంది



పింఛన్ సొమ్ము వలంటీర్లు తెల్లవారు జామునే ఇంటికే తెచ్చేవారు. చంద్రబాబు పుణ్యమా అంటూ గత నెల సచివాలయాల చుట్టూ, ఈ నెల బ్యాంకుల చుట్టూ తిరగాల్సి వస్తోంది. ఎండలో తట్టుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం.

– కొప్పర్తి దుర్గమ్మ, పింఛన్ లబ్ధిదారురాలు, జంగారెడ్డిగూడెం

ఓటుతో బుద్ధి చెబుతాం



ప్రతి నెలా 1వ తేదీన ఇంటికే పింఛన్ వచ్చేది. తమ అవసరాలు వెంటనే తీరేవి. గత నెల సచివాలయాలు, ఇప్పుడు బ్యాంకు చుట్టూ తిరగాల్సి వస్తోంది. పింఛన్‌దారులను ఇన్ని ఇబ్బందులకు గురిచేసిన చంద్రబాబుకు ఓటుతో బుద్ధిచెబుతాం. మా ఉసురు తగులుతుంది. చంద్రబాబు వల్లే ఎండలో తిరగాల్సి వచ్చింది.

– ఎం.కమలమ్మ, కుక్కునూరు

ఎండలో తిరగాల్సి వచ్చింది



పింఛన్ సొమ్ము బ్యాంకులో జమ చేశారని తెలిసి ఏపీజీవీబీకి వెళ్తే సొమ్ము పడలేదు. యూనియన్ బ్యాంక్ వెళ్లమని చెప్పారు. యూనియన్ బ్యాంక్ వెళ్తే అక్కడా పింఛన్ జమ కాలేదని మరో బ్యాంకులో చూడమన్నారు. చంద్రబాబు స్వార్థంతో వలంటీర్లు పింఛన్ సొమ్ము పంచకుండా చేశారు.

– మేడిపల్లి మహాలక్ష్మి, కుకునూరు

జగన్‌తోనే పేద కుటుంబాలకు మేలు

ఎంపీ కోటగిరి శ్రీధర్‌బాబు



చింతలపూడి : సుప్రింపేట ,భట్లువారిగూడెంలో వైసీపీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కార్యకర్తలు, నాయకులు



కామవరపుకోట : తడికలపూడిలో ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీటీసీ కడిమి రమేష్, పార్టీ శ్రేణులు

చింతలపూడి : వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలో ఉంటేనే ప్రతి పేద కుటుంబానికీ మేలు కలుగుతుందని ఎంపీ కోటగిరి శ్రీధర్‌బాబు అన్నారు. చింతలపూడి మండలంలోని పలు గ్రామాల్లో గురువారం సాయంత్రం ఆయన ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజుతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కొవ్వూరిగూడెం, ముస్లిం స్ట్రీట్, సమ్మెటవారిగూడెం, పాత చింతలపూడి గ్రామాల్లో రోడ్ షో నిర్వహించారు. టీడీపీకి పేదలన్నా, దళితులన్నా, మైనార్టీలు అన్నా చులకన భావం ఉందని ఎంపీ విమర్శించారు. పేదలపై గౌరవం లేని టీడీపీని వచ్చే ఎన్నికల్లో ఓడించి బుద్ధి చెప్పాలని కోరారు. ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు విజయరాజు, సునీల్ కుమార్ యాదవ్‌లను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే విజయరాజు మాట్లాడుతూ ముస్లిం మైనార్టీలకు రక్షణ కల్పించేది వైఎస్సార్ సీపీ ప్రభుత్వం మాత్రమేనని చెప్పారు. ఎంపీ శ్రీధర్‌బాబుకు, ఎమ్మెల్యే అభ్యర్థి విజయరాజులకు పట్టణ ప్రజలు, ముస్లిం మహిళలు బ్రహ్మరథం పట్టారు. రోడ్‌షోలో తీన్మార్ డప్పులతో కార్యకర్తలు హల్‌చల్ చేశారు. జగన్ జిందాబాద్ అనే నినాదాలతో పట్టణం హోరెత్తింది. కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు ఎండీ అక్బర్ అలి, ఎండీ జిలాని, ఖాజా మొయినుద్దీన్, ఎండీ రవూఫ్, ఎస్‌డీ హాజీ, ఇమ్రాన్, రహ్మాన్, భక్షు, ఎండీ సాదిఖ్, హఫీజ్, రజాక్, ఇక్బాల్, పార్టీ పట్టణ కన్వీనర్ కొప్పుల నాగేశ్వరరావు, సర్పంచ్ ఆర్‌వీ రామారావు, రాజేష్ నాయుడు, ఎం దుర్గారావు, త్సల్లాబత్తుల శ్రీనివాసరావు, మిరియాల దిలీప్, చెన్నేశవరెడ్డి, జె.శ్రీహరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మోసపుచ్చే వారిని తరిమి కొట్టండి

చింతలపూడి : చింతలపూడి నగర పంచాయితీ పరిధిలోని సుప్రీంపేట, భట్లువారిగూడెం, వైఎస్సార్ కాలనీ, ఘంటా వారివీధి, దేవునిమాన్యం కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రోడ్‌షో నిర్వహించారు. చర్చిలు, ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఆయా ప్రాంతాల్లో విజయరాజు మాట్లాడుతూ సీఎం జగన్ పాలనలో పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందాయని, ఆయన రుణం తీర్చుకునే సమయం వచ్చిందని అన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓట్లేసి ఎంపీ అభ్యర్థి కె.సునీల్‌కుమార్ యాదవ్, తనను గెలిపించుకోవాలని కోరారు. మోసపూరిత మాటలతో మోసపుచ్చే పార్టీలను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్‌పర్సన్ జగ్గవరపు జానకిరెడ్డి, జెడ్పీటీసీ ఎం నీరజా సుధాకర్,ఎంపీపీ డా బి రాంబాబు నాయక్, రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కె దినేష్‌రెడ్డి, మండల బూత్ కన్వీనర్ ఎస్ భరత్‌రెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ ఎం రాంబాబు, పట్టణ సచివాలయాల కన్వీనర్ బి.చెంచమరాజు, పార్టీ రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కార్యదర్శి ఎం.ఇమ్మానియేలు, పార్టీ నాయకులు ఎ.సుబ్బారావు, కాటూరి ఏలియ, గంధం ముత్తయ్య, ఎం.దిలీప్, వెంపా కష్ణ,ఎస్ కాంతారావు, ఎం.దుర్గారావు, బోడా బాలు, శొంఠి ఖన్నా, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీతోనే మేలు

కామవరపుకోట: మరలా మేలు జరగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని ఎంపీపీ మేడవరపు విజయలక్ష్మి, జెడ్పీటీసీ రమేష్ అన్నారు. గురువారం మండలంలో కామవరపుకోట, తడికలపూడి గ్రామాల్లో వారు ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ మిడతా రమేష్ బాబు, సర్పంచ్‌లు కరిపోతూ అనూష, కొత్తపల్లి రజిని శ్రీనివాస్, ఉప సర్పంచ్ మేడూరు రంగబాబు, వైస్ ఎంపీపీ తమ్మిశెట్టి గిరిజ, బొల్లు వెంకట సత్యనారాయణ, మేడంకి పద్మ, పోలిమెట్ల ప్రశాంత్, తమ్మిశెట్టి సుబ్రమణ్యం, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

లక్కవరంలో ఎన్నికల ప్రచారం

జంగారెడ్డిగూడెం రూరల్: మండలంలోని లక్కవరంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్ గుర్తుకు ఓట్లేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కంభం విజయరాజు, కారుమూరి సునీల్ కుమార్‌ని గెలిపించాలని అభ్యర్థించారు. సర్పంచ్ గెల్లా వెంకట రమణ, ఎంపీపీ కొదమ జ్యోతి, ఎంపీటీసీ దల్లి మోహన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు నిమ్మ గురునాధరెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జగన్‌తోనే ప్రజల చెంతకే పాలన

జంగారెడ్డిగూడెం: ప్రజల చెంతకే పాలన కొనసాగాలంటే ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే ఉండాలని మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి అన్నారు. జంగారెడ్డిగూడెంలో గురువారం 24, 28, 29వ వార్డులో పట్టణ అధ్యక్షులు చిటికెల అచ్యుత రామయ్య ఆధ్వర్యంలో గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు, జెడ్పీటీసీ, జిల్లా ప్రచారకమిటీ అధ్యక్షులు పోల్నాటి బాబ్జి, రాష్ట్ర మహిళా సెక్రటరీ కాసర తులసీరెడ్డి, మేడవరపు విద్యాసాగర్, పార్టీ పరిశీలకుడు మండవల్లి సోంబాబు, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ అక్బర్, ఏలూరు జిల్లా జేసీఎస్ కన్వీనర్ చింత అనిల్‌కుమార్ గౌడ్, జిల్లా వైసీపీ కార్యవర్గ సభ్యులు గెద్దాడ శ్రీను, కౌన్సిలర్‌లు దొంతు మాధవ, కనుమూరి లావణ్య, మానవతా మూర్తి, నేకూరి కిషోర్, ఉగ్గం దుర్గాపర్సాద్, తడికమళ్ల మురళి, ఎల్‌వీఆర్, డి.ధనలక్ష్మి, కంచర్ల గీత, కో-ఆప్షన్ సభ్యులు వెంప ఐజి, నాయకులు చలమాల శ్రీను, బత్తిన చిన్న, ముప్పిడి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



కామవరపుకోట : ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ విజయలక్ష్మి, పార్టీ శ్రేణులు



జంగారెడ్డిగూడెం రూరల్ : లక్కవరంలో ప్రచారం నిర్వహించిన పార్టీ శ్రేణులు



జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెంలో ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు